ప్రజాశక్తి

గురువారం 14 డిసెంబర్ 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

ఏసీబీ వలలో విఆర్ఒ

- రైతు వేషంలో వచ్చిన అధికారులు
- రూ.35 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న వైనం



పట్టుబడ్డ విఆర్ఒ రవిశంకర్

ప్రజాశక్తి-ముండ్లమూరు

రైతుల వేషంలో వచ్చిన ఏసీబీ అధికారులు రూ.35 వేలు లంచం తీసుకుంటుండగా విఆర్ఒను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఘటన ముండ్లమూరు తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం జరిగింది. మండలంలోని నాయుడుపాలెం గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న రావూరి రవిశంకర్ ఇటీవల పోలవరం గ్రామానికి ఇన్‌ఛార్జి విఆర్ఒగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్‌కు చెందిన నారాయణనన్, సత్యవతి మరియు టి.మనోహర్ పోలవరం గ్రామంలో సర్వేనెంబర్ 738/1లో 0-66 సెంట్లు, 739/2లో 0-22 సెంట్లు మొత్తం 0-88 సెంట్లను కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన భూమిపై తమ పేర్లతో పాస్‌బుక్ మంజూరు చేయాలని ఈ నెల ఏడున తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ పని కోసం గ్రామ రెవెన్యూ అధికారి రూ.40 వేలు డిమాండ్ చేశారు. లంచం ఇవ్వటం ఇష్టం లేని భూయజమానులు ఒంగోలులోని అవినీతి నిరోధకశాఖ అధికారులను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు బుధవారం తహశీల్దార్ వారి కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారి రవిశంకర్‌కు ఫిర్యాదుదారులు లంచం ఇస్తుండగా రైతుల వేషంలో ఉన్న ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పట్టుబడిన రవిశంకర్‌ను నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని తెలియజేశారు. దాడులలో ఒంగోలు ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సిఐలు సిహెచ్ శేషు, అపర్ణ, పీవీ శ్రీనివాసరావు, ఎస్సై నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

తుపానుతో నష్టపోయిన

రైతులను కేంద్రం ఆదుకుంటుంది..

- అధికారులు ఇచ్చిన నష్టం అంచనాలు వాస్తవమే..
- కేంద్ర బృంద ప్రతినిధి మీనా హుడా



పంటలను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర బృందం, జిల్లా అధికారులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

తుపానుతో నష్టపోయిన రైతులను కేంద్రం తప్పని సరిగా ఆదుకుంటుందని కేంద్ర ప్రభుత్వ బృందం సభ్యులు, సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ మినిస్ట్రీ ఆఫ్ ఇండియా ఏ.డి. మీనా హుడా, కేంద్ర వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు డి.విక్రమ్ సింగ్ తెలిపారు. తుపాను నష్టం అంచనాలను పరిశీలించేందుకు బాపట్ల జిల్లాకు తొలిసారిగా వచ్చిన కేంద్ర బృందం అమర్తలూరు మండలం, ఇంటూరు, గోవాడ గ్రామాలలో బుధవారం పర్యటించింది. నీటమునిగిన వరి పంటను స్వయంగా పరిశీలించింది. వరి పంట పొలాల్లోకి వెళ్లి మొలకెత్తిన వరి ఓదెలను కేంద్ర బందం సభ్యులు నిశితంగా పరిశీలించారు. చేతికందివచ్చిన పంట నీట మునిగిందంటూ కేంద్ర బందం వద్ద రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గోవాడ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను బందం సభ్యులు తిలకించారు. జిల్లాలో జరిగిన నష్టంపై ప్రాథమికంగా రూపొందించిన నష్టం అంచనాల నివేదికను కేంద్ర బందం సభ్యులకు జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ నివేదిక అందజేశారు. రైతులతో ముఖాముఖిగా కేంద్ర బందం సభ్యులు మాట్లాడి జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. రైతులకు సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర బందం సభ్యులు, కేంద్ర వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు డి.విక్రమ్ సింగ్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకున్న ▶ 2లో

రెండు గ్రామాల్లోనే పర్యటన

బాపట్ల జిల్లాలోని చెరుకుపల్లి మండలం, భట్టిప్రోలు మండలం, బాపట్ల మండలంలోని పాత నందాయిపాలెం ప్రాంతంలో కేంద్ర బందం పర్యటించాల్సి ఉన్నప్పటికీ అక్కడికి వెళ్లలేదు. కృష్ణా జిల్లాలో పంటలు పరిశీలన చేసి.. జిల్లాకు ఆలస్యంగా వచ్చింది. అమతలూరు మండలంలోని ఇంటూరు, గోవాడల్లో మాత్రమే తుపానుతో దెబ్బతిన్న వరి, మిరప చేలను పరిశీలించారు. అక్కడ ఏర్పాటుచేసిన ఫోటో గ్యాలరీ చూసి.. జరిగిన నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చీకటి పడటంతో గోవాడ నుంచి తిరుపతికి వెళ్లిపోయారు.

బెదిరింపులతో ఉద్యమాలను ఆపలేరు..

- సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాటం
- ఒంగోలులో సమ్మె చేసే దగ్గరే అంగన్‌వాడీల భోజనాలు
- బాపట్లలో భిక్షాటనతో నిరసన



బాపట్లలో భిక్షాటన చేస్తూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్, బాపట్ల

సమస్యల పరిష్కారమయ్యేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని, బెదిరింపులతో ఉద్యమాలను ఆపలేరని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు. అంగన్‌వాడీల నిరవధిక సమ్మె ప్రకాశం, బాపట్లలో జిల్లాల్లో రెండు రోజూ కూడా కొనసాగింది. ఒంగోలులో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేసిన అంగన్‌వాడీలు అక్కడే భోజనాలు చేశారు. బాపట్లలో అంగన్‌వాడీలు ర్యాలీ నిర్వహించారు. భిక్షాటన చేసి..నిరసన తెలిపారు.

ఒంగోలు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద రెండోరోజైన బుధవారం అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది. కార్యక్రమానికి యూనియన్ నగర కార్యదర్శి కెవి సుబ్బమ్మ అధ్యక్షత వహించారు. సమ్మెను ప్రారంభించిన సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ అంగన్‌వాడీలు అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని చెప్పారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడే అంగన్‌వాడీలకు సిఐటియు పూర్తి మద్దతు ఇస్తోందన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యేంత వరకు సిఐటియు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆందోళన కార్యక్రమంలో ఉంటుందన్నారు. సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. స్వయంగా జగన్మోహన్‌రెడ్డే సమ్మెలో ఉన్న వారందరినీ తొలగించి కొత్తవారిని ఉద్యోగాలలో తీసుకోవాలని సిఫార్సు చేసినట్లు యూనియన్ రాష్ట్ర నాయకత్వంతో చర్చల్లో ▶ 2లో



ఒంగోలులో రెండోరోజు ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం డిమాండ్ ▶ 8లో



ప్రమాదంలో మృతిచెందిన ఇద్దరు వ్యక్తులు

బొలెరో, బైకు ఢీకొని.. ఇద్దరు మృతి

▶ 3లో

మరో మహిళకు గాయాలు

రైతులను కేంద్రం ఆదుకుంటుంది..

(మొదటిపేజీ తరువాయి)

నష్టం వివరాలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అధికారులు ఇచ్చిన నష్టం అంచనాలు వాస్తవమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ వివరాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నివేదికను పరిశీలించి కేంద్రానికి నివేదిస్తామని తెలిపారు. నష్టపోయిన రైతులను కేంద్రం ఆదుకునేలా తమ వంతు కషి చేస్తామన్నారు.

బాపట్లలోనే తుపాను తీరం దాటిందని, దీంతో నష్టం అధికంగా జరిగిందని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. కేవలం 24 గంటలలోనే 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందన్నారు. సుమారుగా రూ.49 కోట్ల మేర నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు కేంద్ర బందానికి ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 93,244 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని కేంద్ర బందం సభ్యులకు వివరించారు. అందులో 75,411 హెక్టార్లలో వరి పంట దెబ్బతిందని, 363 హెక్టార్లలో వేరుశనగ పంట, 9,232 హెక్టార్లలో పొగాకు పంట, 238 హెక్టార్లలో జొన్న, 3,530 హెక్టార్లలో మొక్కజొన్న, 738 హెక్టార్లలో కంది పంట, 1,129 హెక్టార్లలో పత్తి, 2,034 హెక్టార్లలో మినుము, 50 హెక్టార్లలో చెరుకు, 446 హెక్టార్లలో జనపనార, 73 హెక్టార్లలో పెసర పంటలు దెబ్బతిన్నాయని ప్రాథమికంగా అంచనాలు వేశామని తెలిపారు. సుమారుగా రూ.10 కోట్ల మేర నష్టం జరిగినట్లు వివరించారు. 74 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 1,388 మంది బాధితులకు ఆశ్రయం కల్పించామన్నారు. తుపాను ప్రభావంతో 11 వేల కుటుంబాలు నష్టపోయాయని తెలిపారు. 132 గహాలు దెబ్బతినగా, జిల్లాలో 65 రోడ్లు దెబ్బతిన్నాయని, జాతీయ రహదారులకు రూ.10 కోట్లు, రాష్ట్రీయ రహదారులకు రూ.ఐదు కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. 400 విద్యుత్ స్తంభాలు పునరుద్ధరించామన్నారు. 40 కల్వర్టులు దెబ్బతినగా, 100 బోట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని కేంద్ర బందం సభ్యుల దష్టికి ఆయన తెచ్చారు. జిల్లాలో పరిస్థితిని ఆయన స్పష్టంగా వివరించారు. రైతులకు మేలు చేయాలని ఆయన కోరారు.

పర్యటనలో రేపల్లె ఆర్డీవో బి.ఎస్. హేలా షారోన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, ఉద్యాన శాఖ అధికారి జె.జెన్నమ్మ, ఏపీఎంఐపి పీడీ వెంకటరమణ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బెదిరింపులతో ఉద్యమాలను ఆపలేరు..

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఇటువంటి బెదిరింపులు, భయాలతో ఉద్యమాలు ఆపలేరన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి అంగన్‌వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అంగన్‌వాడీలు సమ్మె జరుగుతున్న స్థలంలోనే భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఏపీ మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జె.ఉదయ్‌కిరణ్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు శ్రీదేవి, జ్యోతి, సంధ్యారాణి, నిర్మల, పద్మ, అంగన్‌వాడీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాపట్లలో అంగన్‌వాడీల భిక్షాటన

అంగన్వాడీల సమ్మె బుధవారం రెండో రోజుకు చేరింది. తమ డిమాండ్ల పరిష్కారం అయ్యేవరకు పోరుబాట తప్పదని అంగన్వాడీలు హెచ్చరించారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంపై అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాపట్ల పట్టణంలోని ఫైర్ ఆఫీసు, టీ టైం, పాత బస్టాండ్, తహశీల్దారు కార్యాలయం మీదుగా అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు భిక్షాటన చేసి.. నిరసన తెలిపారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ ఎలిజిబెత్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అనివార్యంగా సమ్మెలోకి దిగాల్సి వచ్చిందన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లైన కనీస వేతనం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు నాయకులు సీతా వసంతకుమారి, గీత, శైలశ్రీ, లత, హేమ పాల్గొన్నారు.



పేర్నమిట్టలో ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

'బాబు ష్యూరిటీ' కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

టీడీపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిఎన్ విజయ్ కుమార్ సూచనలతో బుధవారం మండలంలోని పేర్నమిట్ట 39వ డివిజన్ మర్రిచెట్ల కాలనీలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా టిడిపి శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, 39వ డివిజన్ తెలుగు మహిళా నాయకురాలు అరికట్ల సుమతి, 96వ బూత్ ఇన్‌ఛార్జి షేక్ అమానుల్లా, నాయకులు బడేసాహెబ్, టీడీపీ నాయకులు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-వెలిగండ్ల

వెలిగండ్ల మండలంలోని ఇమ్మడిచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల ప్రమోషన్ మీద ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షులు డాక్టర్ షేక్ గౌస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ గౌస్ మాట్లాడుతూ తనకు చదువు చెప్పిన గురువుకు సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తన గురువు శ్రీనివాసరావు పనిచేసిన పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపించారని, ఇమ్మడిచెరువు కూడా పాఠశాలను కూడా అభివృద్ధి పథంలో నడిపించాలని, విద్యార్థుల్లో మెరుగైన ఫలితాలు తీసుకునిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితురాలికి సాయం అందజేత

ప్రజాశక్తి-వెలిగండ్ల



సాయం అందజేస్తున్న వైసిపి నాయకులు

గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో నర్సమాంబా పురం గ్రామానికి చెందిన ఉండేల వెంకటనారాయణరెడ్డి మృతి చెందాడు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేల నగదును సచివాల య ఉద్యోగిని మేఘన, వైసిపి నాయకులు చిలకల నారాయణ రెడ్డి, ఉండేల చినవెంకటరెడ్డి బుధవారం బాధితురాలు ఉండేల గురవమ్మకు అందజేశారు.

కంభంపాడులో అధ్వానంగా పారిశుధ్యం

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్



గృహాల మధ్య నిల్వ ఉన్న మురుగు నీరు

మండలంలోని కంభంపాడు గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న గుంటలలో మురికి నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతున్నది. ఆ గుంటలలో దోమలు వృద్ధి చెంది వ్యాధులు సోకుతాయేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి గుంటలలో మురుగు నీరు నిల్వ లేకుండా చేసి వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పొగాకు అధిక సాగు లాభదాయకం కాదు

బోర్డు వేలం నిర్వహణాధికారి జి సునీల్‌కుమార్

ప్రజాశక్తి-కొండపి

పొగాకు రైతులు అధిక విస్తీర్ణంలో నాటడం, అధికంగా పండించడం చేయడం తగదని, కౌలు భూములు, అద్దె బ్యారనులో పొగాకు సాగు లాభదాయకం కాదని కొండపి వేలం నిర్వహణాధికారి సునీల్‌కుమార్ రైతులకు తెలియచేశారు. బుధవారం పొగాకు బోర్డు పరిధిలోని వెంకటకృష్ణాపురం గ్రామంలోని పొగాకు తోటలను పరిశీలించారు. పొగాకు పంటలో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణాధికారి మాట్లాడుతూ మిచౌంగ్ తుపాను తర్వాత చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. పొగాకులో అన్య పదార్థాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఆకు అల్లే ప్రాంతం, షెడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రేడు చేసిన పొగాకు బేళ్లు కట్టేటప్పుడు ఇరువైపులా ఎట్టి పరిస్థితుల్లోనూ కాగితాలను ఉపయోగించరాదని తెలిపారు. సొంత భూములు, బ్యారనులు ఉన్న వారు మాత్రమే పొగాకు సాగు చేయడం శ్రేయస్కరమన్నారు. పొగాకుతో పాటు వివిధ రకాల ప్రత్యామ్నాయ పంటలు పండించడం ద్వారా ప్రతికూల వాతావరణ, మార్కెట్లో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గ్రేడింగ్ అధికారి టి సాయికుమార్, పొగాకు కంపెనీల క్రాప్ డెవలప్మెంట్ మేనేజర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



మోజేష్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న నాయకులు

మోజేష్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పోలీసుల చర్యల కారణంగా ఆత్మాహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతిచెందిన నాగెపోగు మోజెష్ మృతదేహానికి స్వగ్రామమైన పుల్లలచెరువు మండలం మల్లాపాలెంలో బుధవారం దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మోజేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. మోజెష్‌కు నివాళులర్పించిన వారిలో టిడిపి నియోజకవర్గ టిడిపి గూడూరి ఎరిక్షన్ బాబు, టిడిపి నాయకులు శనగా నారాయణరెడ్డి, షేక్ మాబు, కాకర్ల కోటయ్య, చేకూరి సుబ్బారావు, భాస్కర్, కొర్రపోలు సుందర్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కన్వీనర్ గర్నిపూడి వినయ్ కుమార్ మాదిగ, దళిత బహుజన ఐక్యవేదిక అధ్యక్షుడు కోటా డేవిడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు, ముస్లిం యూత్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, సామాజిక కార్యకర్త సింగా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

రహదారికి మరమ్మతులు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండల పరిధిలోని నాయుడుపాలెం ఎస్‌సి కాలనీకి చెందిన స్మశాన వాటికకు వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. దీంతో రహదారి మరమ్మతుల కోసం మంత్రి సురేష్ రూ. నాలుగు లక్షలు మంజూరు చేశారు. సర్పంచి కోటిరెడ్డి రహదారి మరమ్మతుల పనులను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి వెంకట సుబ్బయ్య, నాసరయ్య, అచ్చిబాబు, అహరోను తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై గ్రామసభ

ప్రజాశక్తి-పుల్లలచెరువు

అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని సుద్దకురవ తాండా సర్పంచి బి. వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. సుద్దకురవ తాండాలో ఉపాధి పనులపై బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సంధర్భంగా సర్పంచి మాట్లాడుతూ అవసరమైన ఉపాధి పనులను గుర్తించి కూలీలకు పనులు కల్పించాలన్నారు. తద్వారా వలసలు నివారించేందుకు కృషి చేయాలన్నారు. జాబ్‌కార్డు లేని వారికి జాబ్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రాజ్ కుమార్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



స్నేక్ రీస్క్యూవర్ పట్టుకున్న కొండ చిలువ

కొండచిలువ కలకలం

త్రిపురాంతకం : మండల పరిధిలోని ఎండురివారిపాలెం గ్రామంలో వరి పొలంలో కొండ చిలువ బుధవారం కలకలం రేపింది. వరి కోస్తున్న సమయంలో కూలీలకు కొండ చిలువ కనిపించింది. భయభ్రాంతులకు గురైన కూలీలు ఫారెస్ట్ స్నేక్ రీస్క్యూవర్ మల్లికార్జునకు సమాచారం అందించారు. మల్లికార్జున అక్కడికి వెళ్లి కొండ చిలువను పట్టుకున్నాడు. కొండ చిలువ 8 అడుగుల పొడువు ఉన్నట్లు మల్లికార్జున తెలిపాడు. దాన్ని నల్లమల అటవీ ప్రాంతంలో వదిలి వేస్తానని ఆయన తెలిపారు.

రైతు సంఘం చొరవతో పంట నష్టం నమోదు

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు



దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న అధికారులు, రైతు సంఘం నాయకులు

మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఖరీఫ్, రబీలో సీజన్లలో రైతులు మిర్చి, మినుము, పొగాకు, శనగ పంటలు సాగు చేశారు. తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షానికి పంటలు వాడుమొఖం పట్టాయి. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకు నేందుకు పంట నష్టం నమోదు కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈక్రమంలో మినుము పంట పచ్చగా ఉందని నమోదుకు తిరస్కరించారు. దీంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. సమస్యను రైతు సంఘం నేతల దృష్టికి తీసుకువెళ్లారు. రైతు సంఘం ఆద్వర్యంలో మినుము పంటను పరిశీలించారు. మొక్కను పీకి చూడగా వేరుకుళ్లి పూతపిందె లేక పోవడాన్ని గమనించారు. రెండురోజుల్లో మినుము పూర్తిగా ఎండిపోతుందని వ్యవసాయ అధికారులకు వివరించారు. పెట్టిన పెట్టుబడి రూపాయి కూడ తిరిగి రాని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జె.జయంతిబాబు మాట్లాడుతూ వర్షం కారణంగా అన్ని రకాల పంటలు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ఏ పంట చేతికి వచ్చే పరిస్థితి లేదన్నారు. పచ్చగా ఉందన్న సాకుతో ఎన్యూమరేషన్‌లో రైతులకు అన్యాయం చేయడం తగదన్నారు. మినుముతో పాటు మిర్చి పంట కూడ వేరుకుళ్ళి క్రమంగా ఎండిపోతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో అన్ని పంటల నష్టాన్ని నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో స్పందించిన అధికారులు అన్ని రకాల పంటల నష్టాన్ని నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎఓ పి.వెంకట్రావు, కౌలు రైతుసంఘం జిల్లా నాయకుడు టి.శ్రీకాంత్ , సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

సర్వేను పూర్తి చేయాలి : డిపిఒ

ప్రజాశక్తి- కొత్తపట్నం



రికార్డులు పరిశీలిస్తున్న డిపిఒ

మండల పరిధిలోని గుండమాల గ్రామాలో స్వామిత్వ సర్వేలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారులు రికార్డులు పరిశీలించారు. సర్వే ఖచ్చితత్వంతో త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. గ్రౌండ్ ట్రుతింగ్ పూర్తి చేసి, గ్రౌండ్ వాలిడేషన్ దశలో వెక్టరైజేషన్ చేయాలన్నారు. యజమానులకు 9(2) నోటీసులు ఇవ్వాలన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని సరిచేయాలన్నారు. 36 కాలాల వివరాలు, డ్రాఫ్ట్ మ్యాప్‌ను ఖచ్చితత్వంతో తయారు చేయాలనఆనరు. అన్ని దశలు సమాంతరంగా చేస్తేనే సర్వే త్వరితగతిన పూర్తి చేయగలమని దిశానిర్దేశం చేశారు. సర్వేలో రోజువారీ పురోగతి ఉండాలన్నారు. అనంతరం రాజుపాలెం గ్రామపంచాయతీని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు.ఈ కార్యక్రమం ఎంపిడిఒ పి. సుజాత , విస్తరణాధికారి ఎ .బాలచెన్నయ్య , పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, స్వామిత్వ సర్వే నోడల్ ఆఫీసర్, జిల్లా సర్వేయర్ నాళం వెంకటేశ్వర్లు , సుశాంత్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కంకర పరిచారు.. తారు మరిచారు..

- రాపోకలకు అవస్థలు
- పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

పజాశక్తి- పుల్లచెరువు

పుల్లలచెరువు నుంచి గారపెంట గూడేనికి వెళ్లే రహదారి గుంతలతో అధ్వానంగా తయారైంది. రహదారికి మరమ్మతులు చేపట్టాలని గిరిజనులు అనేక సార్లు అధికారులకు విన్నవించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. ఇటీవల ప్రజాశక్తి దినపత్రికలో రహదారి దుస్థితి గురించి ఓ కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన మంత్రి సురేష్ రహదారిని నిర్మించాలని అధికారులు ఆదేశించారు. దీంతో అధికారులు గుంతల రోడ్డును చదును చేసి కంకర పోశారు. అయితే తారు వేయడం మరించారు. దీంతో ఈ రహదారిపై ప్రయాణించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. గ్రావైల్ రహదారి ప్రయాణించే సమయంలో వాహనాలు అదుపు తప్పి బోల్తా కొడుతున్నాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు భయాందోళన చెందుతున్నారు. బైకులు బోల్తా కొట్టిన ఘటనల్లో అనే మంది గాయపడ్డారు.వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు ఈ రహదారిపై రాకపోకలు సాగించేందుకు అనే అసవ్థలకు గురవుతున్నారు. ప్రధానంగా రాత్రి సమయంలో ఈ రహదారిపై ప్రయాణించాలంటే హడలి పోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంకరపై తారు పోసి తమను ఇక్కట్ల నుంచి గట్టెకెక్కించాలని వాహన చోదకులు, గ్రామస్తులు కోరుతున్నారు.



గ్రావెల్ పరిచి వదిలేసిన రహదారి

బొలెరో, బైకు ఢీకొని..

- ఇద్దరు మృతి
- మరో మహిళకు గాయాలు

ప్రజాశక్తి-పెద్దారవీడు

బొలెరో వాహనం, బైకు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు మతి చెందారు. మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని గోబ్బూరు– తోకపల్లి గ్రామాల మధ్యలో జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కురిచేడు మండలం పడమర నాయుడుపాలెం పంచాయతీలోని వివై.కాలనీకి చెందిన బత్తుల రామాంజనేయులు(50),బత్తుల నారమ్మ, పామూరి అశోక్(18) మార్కాపురం మండలం తిప్పాయపాలెం గ్రామంలోని తమ బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగి బైకు స్వగ్రామానికి వస్తున్న సమయంలో ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి కుంట నుంచి మార్కాపురం వైపునకు వెళ్తున్న బొలెరో వాహనం ఢీకొంది. దీంతో రామాంజనేయులు, అశోక్ అక్కడిక్కడే మతి చెందారు.నారమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ రాజ్‌కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.



అధికారులు స్వాధీనం చేసుకున్న లారీ

తెల్లరాయి తరలిస్తున్న లారీ స్వాధీనం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మండలం జమ్మలమడక నుంచి సదర్ రాక్స్ కంపెనీ పేరుతో లారీలో అక్రమంగా తరలిస్తున్న తెల్ల రాయిని మైన్స్ అండ్ విజిలెన్స్ స్క్వాడ్ ఏడీ ఈరేష్, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ జి.మురళీకృష్ణ పట్టుకున్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం సమీపంలో బుధవారం లారీని పట్టుకున్నారు. పరిమితికి మించి లోడు ఉండడం, కాలం చెల్లిన బిల్లుతో తెల్లరాయిని తరలిస్తుండగా లారీని పట్టుకొని కనిగిరి పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. అక్రమంగా మైనింగ్ చేపట్టిన, తరలించిన కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.



నిందితులతో ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు

కర్నాటక మద్యం పట్టివేత

- 60 బాటిళ్లు స్వాధీనం
- ముగ్గురు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

కర్నాటక రాష్ట్రం మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు, వారికి సహకరించిన మరో వ్యక్తి అరెస్టు చేసి వారి వద్ద నుంచి 60 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సెప్షల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిఐ అరుణ కుమారి తెలిపారు. 12వ అమరావతి ఎక్స్ ప్రెస్ రైలులో కర్ణాటక నుంచి గిద్దలూరుకు మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు, వారికి తరలిస్తున్న మరో వ్యక్తిని జిఆర్‌పి పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 60 (750 ఎంఎల్) మద్యం బాటిళ్లు, రెండు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె


రేపల్లెలో మాట్లాడుతున్న సిఐటియు అధ్యక్షులు మణిలాల్


చీరాల తహశీల్దారు కార్యాలయం వద్ద అంగనవాడీల ధర్నా

ప్రజాశక్తి - నగరం

స్థానిక తహశీసిల్దారు కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో అంగనవాడీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. తహశీల్దారు ఆఫీసులో వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని గతంలో అనేక దఫాలు వేడుకున్నప్పటికీ పరిష్కరించకపోగా అరెస్టులు చేసి నిర్బంధాన్ని ప్రయోగించారని అన్నారు. ఈ నేపథ్యంలో సమ్మెచేయటం తప్ప లేదన్నారు. యాప్‌లు, సర్వేలు, రకరకాల పేరుతో పని వత్తిడి పెంచారని అన్నారు. రోజువారీ ధరలు పెరుగుతున్నా వేతనాలు పెరగడంలేదని అన్నారు. తెలంగాణా కన్నా రూ.వెయ్యి ఎక్కువ ఇస్తామన్నా హామీ అమలు చేయాలని కోరారు. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడం, నాణ్యమైన ఫుడ్ సరఫరా చేయటం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ సిఐటియు మండలం నాయకులు కె రత్నకుమారి, ఎస్ రాజ్యలక్ష్మి, నలిని పాల్గొన్నారు.

కారంచేడు : అంగన్వాడీల నిరవధిక సమ్మె సందర్భంగా కారంచేడు మండల కార్యాలయం వద్ద ధర్నా చేశారు. వినతిపత్రం అంగన్వాడి కార్యకర్తలు అందజేశారు. సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సిఐటియు జిల్లా నాయకులు పి కొండయ్య కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు పి అనిత, శ్రీలక్ష్మి, మేరీ, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె రెండవ రోజు సంతమాగులూరు ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులను కలిసి తమ సమస్యలను విన్నవిస్తూ భిక్షాటన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు టి సింగర కొండ మాట్లాడుతూ కార్యకర్తలు గొంతెమ్మ కోరికలు కోరుకోవడం లేదని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి నాగమణి, ఎస్‌కె మస్తాన్ బి, బి నాగమల్లేశ్వరి, ఎస్తేరురాణి, శ్రీదేవి పాల్గొన్నారు.

కొల్లూరు : అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ మండలంలో బుధవారం నిరవధిక సమ్మె చేశారు. అంగన్వాడీల శిబిరంను సందర్శించి కృష్ణ పశ్చిమ డెల్టా మాజీ ఛైర్మన్, టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, సిపిఎం మండల నాయకులు బొనిగల సుబ్బారావు మద్దతు ప్రకటించారు.

రేపల్లె : అంగనవాడీ కార్యకర్తలు రెండో రోజు సమ్మె కొనసాగించారు. సమ్మెకు టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్, జనసేన పట్టణ అద్యక్షుడు అర్ మహేష్, ఆదర్శ వేదిక కన్వీనర్ వై కిషోర్ మద్దతు తెలిపారు. అంగనవాడీ కార్యకర్తలు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్ యూనియన్ సీఐటీయు జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, రేపల్లె ప్రాజెక్ట్ కార్యదర్శి కె వాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో తమది సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకొంటునా మహిళల సంక్షేమాన్ని పక్కన పడేసిందని ఆరోపించారు. ప్రదర్శనలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎన్ కృష్ణకుమారి, డి జ్యోతి, ఎస్ నిర్మల, జ్యోతి, రజిని, విజయలక్ష్మి, సిఐటియూ, టిడిపి, జనసేన నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు కెవి లక్ష్మణరావు, డి శ్రీనివాసరావు, కె ఆశీర్వాదం పాల్గొన్నారు.

అద్దంకి : స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు యూటీఎఫ్ మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇట్టా రామారావు, బేతాళ పూర్ణచంద్రరావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జగన్నాధం బాబురావు బుధవారం మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో గంగాధర్, కృష్ణారావు, బివి రత్నం పాల్గొన్నారు.

పంగులూరు : అంగన్వాడీల సమ్మెకు సిపిఎం నాయకులు రాయిని వినోద్ బాబు సంఘీబావం ప్రకటించారు. అంగన్వాడీలు స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలి నిర్వహించారు. బస్టాండు సెంటర్లో మానవహారం నిర్వహించి బిక్షాటన చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుడిపాటి మల్లారెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చీరాల : అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానని ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ధర్నాకు ప్రాజెక్టు నాయకురాలు పిప్రమీల, జి సుజీవన అధ్యక్షత వహించారు. అంగనవాడి యూనియన్ జిల్లా కార్యదర్శి పి రేఖ ఎలిజిబెత్ మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్ బాబురావు పాల్గొన్నారు.

నిజాంపట్నం : అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్వాడి యూనియన్ పల్లపట్ల ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వై మేరీమణి, సిఐటియు మండల నాయకులు ఎన్ శివశంకర్ డిమాండ్ చేశారు. స్థానిక తాహాశాల్దారు కార్యాలయం వద్ద సమ్మె సందర్భంగా ధర్నా శిబిరం నిర్వహించారు. తహాశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్,హెల్పర్స్, సిఐటియు నాయకులు బేబీ రాణి, ఉష, దిల్షాద్, గాయత్రి, రాజేశ్వరి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేశారు. సమ్మెకు రైతు సంఘం నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మురుగుడు సత్యనారాయణ, చేనేత కార్మిక సంఘం నాయకులు దీపాల సత్యనారాయణ, కౌలు రైతు సంఘం నాయకులు జి నాగరాజు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల కార్యదర్శి రమాదేవి, భద్రకాళి, రత్నకుమారి, రూప, భట్టిప్రోలు, వెల్లటూరు, పల్లికోన సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

భట్టిప్రోలు (చుండూరు) : అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని రెండవ రోజు చుండూరు తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు నాయకులు బి అగస్టీన్ మాట్లాడుతూ అంగన్వాడీలకు సుప్రీంకోర్టు నిర్దేశించిన ప్రకారం వేతనం అందించాలని డిమాండ్ చేశారు.

పర్చూరు : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని అంగనవాడీ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి రాణి ఎలిజిబెత్ కోరారు. స్థానిక తహశీల్ధారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు మాట్లాడారు. తహశీల్ధారు కార్యాలయం నుండి బొమ్మల సెంటర్ వరకు అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలి నిర్వహించారు. కార్యక్రమంలో ఎం డేవిడ్, ప్రాజెక్ట్ అధ్యక్షులు ఐ వెంకటలక్ష్మి, కార్యదర్శి టి రాణి, టి జోస్న, పి శ్యామల, పి విజయలక్ష్మి పాల్గొన్నారు.

చెరుకుపల్లి : స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మనిలాల్, కె శరత్ మాట్లాడారు. తహశీల్దారుకు వినతి పత్రాన్ని అందజేశారు.

మెదరమెట్ల : రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం ఆంజనేయులు అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ మండల నాయకురాలు చైతన్య, సిఐటియు బాధ్యులు వై రవీంద్రబాబు అనంతరం ఎంపిడిఒ డి సురేష్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు.

ఇంకొల్లు రూరల్ : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్వాడి కార్యకర్తలు రెండోవ రోజు నిరవధిక సమ్మె చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, అంగన్వాడీ కార్యకర్తలు సరళ, లత, శ్రీదేవి, రాజ్యలక్ష్మి, లక్ష్మీ, కుమారి, జ్యోతి, భారతి, పద్మావతి, ఉషారాణి, దేవమ్మ పాల్గొన్నారు.


భట్టిప్రోలు తహశీల్దారు ఆఫీసు వద్ద అంగనవాడీల ధర్నా


చెరుకుపల్లి తహశీల్దారు ఆఫీసు వద్ద అంగనవాడీల వినతి

15న సావిత్రి జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి - రేపల్లె


కె శ్రీనివాసరావు

మండలంలోని వడ్డివారి పాలెంలో మహానటి సావిత్రి స్థాపించిన సావిత్రి గణేష్ జెడ్‌పి ఉన్నత పాఠశాలను ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించ నున్నారనీ ప్రిన్సిపల్ బి మాధవి తెలిపారు. స్కూల్లో జరిగే మహానటి సావిత్రి జయంతి ఉత్సవాల్లో పాల్గొంటారని అన్నారు. విద్యాలయంలో చదివిన 74–75 బ్యాచ్ పూర్వ విద్యార్థులను వారి చేతుల మీద సత్కరించనున్నట్లు తెలిపారు. మహానటి సావిత్రి కళాపీఠం సౌజన్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఏపీ ప్రెస్ అకాడమీ సెక్రెటరీ బాలగంగాధర్ తిలక్, కళాపీఠం నిర్వాహకులు బడే ప్రభాకర్, హైకోర్టు న్యాయవాది చెంచు నాయుడు, తిరుపతి వెంకయ్య, ఎంఇఒ కె సురేష్, పూర్వ హెచ్‌ఎం మట్టా జ్యోత్స్న, బసవతారకం హాస్పిటల్ ధినిత హాజరవుతారని తెలిపారు.


ఆర్టీసీ గ్యారేజి వద్ద ఆర్టీసీ కార్మికుల ధర్నా

ఆర్టీసీ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - అద్దంకి

ఆర్టిసి కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఎన్‌ఎంయుఎ రీజినల్ సెక్రెటరీ తులసి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్టీసీ గ్యారేజ్ ఎదుట ఎన్‌ఎంయుఎ ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు రీజనల్ జాయింట్ సెక్రెటరీ కెసి రాజు మాట్లాడుతూ గతంలో అమలు చేసిన పరిమితి లేని వైద్య సౌకర్యాలు అందించాలని కోరారు. 2017నుండి ఉన్న బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు సిఐటియు నాయకులు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. సమగ్ర రూటు సర్వే ఉండాలని కోరారు. అడ్వాన్స్ లివ్ పొజిషన్ ఉంచాలని అన్నారు. స్పేర్లు, మస్టర్ గురించి మాట్లాడారు. ఇటీవల కాలంలో ఇష్టా రీతిన కిలోమీటర్లను పెంచారని అన్నారు. వాటిని వెంటనే తగ్గించాలని కోరారు. ఓటి అలవెన్స్‌లను పెంచాలని అన్నారు. గ్యారేజీలో అనేక సమస్యలు ఉన్నాయని, డిపో మేనేజర్ వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పుల్లారావు, భానుప్రకాష్, ఆంజనేయులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.


స్కూల్ కాంప్లెక్స్ వద్ద ప్రధానోపాధ్యాయుల నిరసన

నల్ల బ్యాడ్జీలతో హెచ్‌ఎం నిరసన

ప్రజాశక్తి - చీరాల

ప్రధానోపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం హై స్కూల్‌లో బుధవారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశం సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పలువురు హెచ్‌ఎంలు మాట్లాడుతూ పాఠశాల నిర్వహణ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. నాడు – నేడు ఫేజ్ 2 నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రతి ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ ఆపరేటర్, నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని కోరారు. ప్రతినెల 5వ తేదీలోపు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎంల సంఘం నాయకులు డి రత్నకుమారి, జి శ్రీనివాసరావు, ఎం వెంకటేశ్వర్లు, కుర్రా రామారావు పాల్గొన్నారు.

వాలంటీర్లకు నియామక పత్రాలు

ప్రజాశక్తి - చీరాల


నియామక పత్రాలు అందజేస్తున్న బలరాం

వాలెంటీర్లు అందరూ బాధ్యతగా విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి అన్నారు. మండలంలో ఖాళీగా ఉన్న ఆరు వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోగా బుధవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద వారికీ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి మండలం అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, పృధ్వి ధనుంజయ, బుర్ల మురళీకృష్ణ, చిన్ని లీలాధర్, గుర్రం బుజ్జి, పర్వతనేని శ్రీనివాసరావు, గవిని నారాయణ పాల్గొన్నారు.

నేటికీ వదలని వర్షపునీరు

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)


నీళ్లలో ఉన్న వరి పనలు పరిశీలిస్తున్న ఎఒ సునీత

వేమూరు మండలం చావలి, పెరవలి కాలింగ్ గ్రామాల్లో నేటికీ వర్షపు నీరు తగ్గలేదు. వరి పంట నీటిలోనే కుళ్ళిపోతూ ఉండటంతో రైతులు ఆందోళనకు గురివుతున్నారు. ఎఒ సిహెచ్ సునీత నీళ్లలో ఉన్న వరి మాగాణిని పరిశీలించారు. నీటిలో ఉన్న ప్రతి పంటను నమోదు చేసి పరిహారం అదే విధంగా చర్యలు తీసుకుంటామని హామీలు ఇచ్చారు. రైతులు తమ వద్ద ఉన్న పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డుతో నమోదు టీంకు అందించి దగ్గరుండి నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ క్రాఫ్ట్ చేసుకున్న రైతులకు చెప్పారు. ఈమె వెంట వ్యవసాయ సిబ్బంది, రైతుల ఉన్నారు.

ప్రజాశక్తి 5
గురువారం 14 డిసెంబర్ 2023

అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా..

- 400 మంది విద్యార్థులకు ఉచిత విద్య, వసతి
- 500 మంది మహిళలకు కుట్టుమిషన్లు అందజేశా..
- సొంత నిధులతో ప్రజల దాహార్తి తీరుస్తున్నా..
- ఎవిఎం ట్రస్టు మిషన్ ప్రతినిధి జినుకూటి జాన్‌బాబు





సిఎం జగన్‌తో జాన్‌బాబు (ఫైల్)

ప్రజాశక్తి-త్రిపురాంతకం

తనకు ఎమ్మెల్యేగా ఓ అవకాశం ఇస్తే.. అభివృద్ధి చేసి చూపిస్తానని ఎవిఎం ట్రస్టు మిషన్ ప్రతినిధి జినుకూటి జాన్‌బాబు తెలిపారు. పేదలకు సేవలు అందించాలనే తలంపుతో తాను ఎవిఎం ట్రస్టును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. త్రిపురాంతకం మండలంలోని రామసముద్రం తమ స్వగ్రామమని, తమ తల్లిదండ్రులు జినుకూటి అగస్టిన్, విజయ మనోహరమ్మ అని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేసినట్లు చెప్పారు. తమ గ్రామంలో నిత్యం కరువు విలయతాండవం చేస్తుందన్నారు. దీంతో గ్రామంలోని దళిత, బలహీనవర్గాల ప్రజలు నిత్యం వలస పోతుంటారని పేర్కొన్నారు. గ్రామంలో కనీస వసతులు, మౌలిక సదుపాయాలు కూడా లేవన్నారు. పాఠశాలకు సెలవుల సమయంలో మండల పరిధిలోని గ్రామాలకు వెళ్లి అక్కడి పరిస్థితులను గమనించేవాళ్లమన్నారు. దళిత వాడల్లోని పేదల స్థితిగతులు, వారి కష్టాలను చూసి చలించిపోయేవాడినని తెలిపారు.

సేవా కార్యక్రమాలు ఇలా..

2001లో యర్రగొండపాలెం కేంద్రంగా అద్దె గదిలో హాస్టల్‌ను ఏర్పాటు చేసి.. పేద విద్యార్థులకు విద్యనందించే విధంగా అడుగులు ముందుకు వేశానన్నారు. సుమారు 20 మంది విద్యార్థులతో అద్దె భవనంలో ప్రారంభమైన హాస్టల్‌ను



బోరును ప్రారంభిస్తున్న జాన్‌బాబు

నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ పిల్లలను కూడా హాస్టల్‌లో చేర్పించి విద్యనందించాలని కోరినట్లు తెలిపారు. దీంతో యర్రగొండపాలెంలోని త్రిపురాంతకం వెళ్లే దారిలో ఐదు ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి పాఠశాలను ఏర్పాటు చేసి ఉచిత విద్య, భోజన, వసతి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఇప్పటివరకూ సుమారు 400 మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించినట్లు చెప్పారు. వితంతు మహిళలు ఆర్థికంగా తమ కాళ్లమీద తామే నిలబడే విధంగా గ్రామాలలో తమ ట్రస్టు ద్వారా ఉచితంగా ట్రైలరింగ్ నేర్పించినట్లు తెలిపారు. ట్రస్టు ద్వారా 500 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందజేసినట్లు చెప్పారు.

సొంత నిధులతో బోర్లు ఏర్పాటు..

ప్రజల దాహార్తిని తీర్చేందుకు గ్రామాల్లో సొంత నిధులలో బోర్లు ఏర్పాటు చేసి మోటార్లు బిగించి నీటిని సరఫరా చేస్తున్నట్లు జాన్‌బాబు తెలిపారు. యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లోని పలు గ్రామాల్లో ఈ పాటికే సొంత నిధులతో మంచినీటి బోర్లు, మోటార్లు బిగించి ప్రజల దాహార్తి తీర్చుతున్నట్లు తెలిపారు. బాల్య సన్నిహితులు, తన సామాజిక వర్గానికి చెందిన బంధువులు, స్నేహితులు, అన్ని వర్గాల ప్రజలు, నాయకుల అండదండలు తనకు మెండుగా ఉన్నట్లు జాన్‌బాబు తెలిపారు.

కమిషనర్‌ను కలిసిన గుండంచర్ల నిర్వాసితులు



అర్జీ ఇస్తున్న నిర్వాసితులు

ప్రజాశక్తి-పెద్దారవీడు

వెలిగొండ ప్రాజెక్టులో ముంపు గ్రామమైన గుండంచర్ల నిర్వాసితులు విజయవాడలోని ఆర్అండ్ఆర్ కమిషనర్ కార్యాలయంలో ఆయనను బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. తమకు పెద్దారవీడు మండలంలోని దేవరాజుగట్టు వద్ద 51.62 ఎకరాల స్థలాన్ని పునరావాస కాలనీకి కేటాయించారని, 712 మందికి పట్టాలు ఇవ్వాల్సి ఉండగా, 530 మందికి మాత్రమే సరిపడా భూమిని సేకరించారని, మరో 13 ఎకరాలు భూసేకరణ చేసి ఒకేసారి గ్రామస్తులందరికి పట్టాలు ఇవ్వాలని కోరారు. స్మశాన వాటిక కోసం స్థలం సేకరించాలని, పునరావాస కాలనీలో పూర్తిగా మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. స్పందించిన ఆయన జిల్లా కలెక్టర్‌తో ఈ విషయంపై మాట్లాడ తానని వారికి వివరించారు. కార్యక్రమంలో ఇండ్ల రామకష్ణారెడ్డి, గోరంట్ల అశోక్ చంద్రరెడ్డి, ఇండ్ల తిరుపతిరెడ్డి, పాముల వీరయ్య, గోపీదేసి ఎర్రయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పులికొండ పాఠశాలలో ఎంఇఒ తనిఖీ



తనిఖీ చేస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని పులికొండ యూపి పాఠశాలలో బుధవారం ఎంఈఓ-1 ఎస్ వెంకటేశ్వర్లు వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంఈఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను తనిఖీ చేశారు. వారి నోట్సులు, వర్క్ పుస్తకాలు తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల పాఠ్య బోధన పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల మెరుగుదల కోసం కృషి చేయాలన్నారు. సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు విక్టోరియారాణి, ఉపాధ్యాయులు ఎస్‌కె అక్బర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు రూ.26 వేల వేతనమివ్వాలి

- ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలని
- కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె



కనిగిరిలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-కనిగిరి

అంగన్వాడీల సమస్యలకు పరిష్కారం కోరుతూ సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా బుధవారం కనిగిరి పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసి కేశవరావు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మినీ అంగన్‌వాడీ వర్కర్స్‌కు ప్రమోషన్స్ ఇవ్వాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మనోరంజిత, రజిని, సీత, రాజ్యలక్ష్మి, నారాయణమ్మ, అమల, అనిత, కవిత, భాగ్యలక్ష్మి, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎస్కే ఖాదర్ వలీ పాల్గొన్నారు.

వెలిగండ్ల: వెలిగండ్ల అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ సమ్మె రెండో రోజూ కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ నాయకులను రెండోరోజు చర్చలకు పిలిచి పరిష్కారం చూపకుండానే అర్ధాంతరంగా ముగించారని యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు సోము వెంకటశ్రీలక్ష్మి బుధవారం దీక్షా శిబిరంలో తెలిపారు. సమస్యలు పరిష్కరించకుంటే ఈ సమ్మెను ఎంతవరకయినా తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ బుధవారం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు యర్రగొండపాలెంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట రెండో రోజు సమ్మె చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డికెఎం రఫి, సిఐటియూ ఏరియా కో ఆర్డినేటర్ షేక్ అమీర్‌బాషా, అంగన్‌వాడి యూనియన్ నాయకురాళ్లు ఎ నాగ మల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బులు, పి.సుభాషిని, సిహెచ్ సునీత, సుజాత, అరుణ, కె.జయమ్మ, ఏ నాగరాజుకుమారి, సుబ్బులు, తదితరులు పాల్గొన్నారు.



కంభంలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

కంభం రూరల్: వేతనాలు పెంచాలని అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్అండ్‌బీ బంగ్లాలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు మరియు ఏఐటీయూసీ నాయకులతో పాటు కంభం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఏఐటియుసి, సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె కార్యక్రమం బుధవారానికి రెండో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం జరిగింది. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఎఐటియుసి సెక్రెటరీ ఎస్.కె కాసిం, సిఐటియు పట్టణ కార్యదర్శి రుబెన్, జిల్లా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు టి రేణుక దేవి, ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, సిఐటియు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు లలిత కుమారి, కె ప్రభావతి, ఎం రమాదేవి పాల్గొన్నారు.

మద్దిపాడు: అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె ఆపేది లేదని సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు తెలిపారు. మండల కేంద్రమైన మద్దిపాడులో అంగన్వాడీల చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం రెండో రోజుకు చేరుకుంది. కార్యక్రమానికి మద్దిపాడు అంగన్వాడి ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాతాని ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. నిరసన కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శులు పల్లాపల్లి ఆంజనేయులు, సిఐటియు మండల కార్యదర్శి ఉబ్బ ఆదిలక్ష్మి, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు నల్లమలకు జయప్రద, రజిని, రాధా,ప్రమీల, ఆదిలక్ష్మి, మేరీ, ప్రభావతి, శారద, కళ్యాణి అంగన్వాడి టీచర్లు, ఆయాలు దాదాపు 170 మంది వరకు పాల్గొన్నారు.

పొదిలి: అంగన్వాడీ కార్యకర్తల జీతం రూ.26 వేలకు పెంచాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి బాలవెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ ఆవరణలో జరిగిన అంగన్వాడీల సమ్మెనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బుజ్జిబాబు, పొదిలి మండల గౌరవాధ్యక్షుడు పి వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు బాల కాశిరెడ్డి, గోనె శ్రీనివాసులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మర్రిపూడి: మర్రిపూడి మండలానికి చెందిన అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు బుధవారం విధులను బహిష్కరించి మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా కొనసాగించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

దర్శి: అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఏపీ వర్కర్స్, హెల్ఫర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణమ్మ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీడీపీఓ కార్యాలయం అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్ఫర్స్ సీఐటీయు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాకు యూనియన్ నాయకులు అజిత అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు సందు వెంకటేశ్వరరావు, తాండవ రంగారావు, అచ్చమాంబ, బాలమ్మ, తిరుపతమ్మ, నాగమణి, అంజమ్మ, సువర్ణలత, చైతన్యభారతి, శ్యామలాదేవి, జయమణి, విశ్వవాణి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కొండపి: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారం కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కొండపిలోని తహశీల్దారు కార్యాలయం ముందు బుదవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి సిఐటియు నాయకులు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.వందనం, వై.రూబెన్, సూరి, పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో అంగన్‌వాడీలు రెండో రోజూ సమ్మె చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రఫి పాల్గొన్నారు.

'ఉద్యమ ప్లాటినం' ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్థానిక రావిపూడి వెంకటాద్రి మీటింగ్ హాల్‌లో రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్‌లో ఉద్యమ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. భారత హేతువాద సంఘం ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు. మత విశ్వాసాలు – వైజ్ఞానిక దృక్పథం అంశంపై తెలంగాణ హేతువాద సంఘ ఉపాధ్యక్షులు షేక్ నబి సాహెబ్ మాట్లాడారు. మత విశ్వాసాలు స్వతంత్ర ఆలోచనను నిర్మూలిస్తాయని అన్నారు. మత గ్రంథాల్లో ఉన్నట్లుగా జీవనం సాగించాలని అంటాయని అన్నారు. అలాంటి మత విశ్వాసాలను ప్రశ్నించాలని అన్నారు. మత చాందస వాదం – హేతువాదం అంశంపై భారత హేతువాద సంఘ ట్రెజరర్ షేక్ బాబు వివరించారు. మతం, రాజకీయాలు, కులం, రాజకీయాలు కలసి ఫాసిజంను కొనసాగిస్తున్నాయని అన్నారు. మత విశ్వాసాలతో ప్రజాస్వామ్యం అపజయం అవుతుందని అన్నారు. స్వతంత్రంగా ఆలోచించలేకపోవడమే కారణమని అన్నారు. మేడూరి రచన హేతువాద, మానవవాద ఉద్యమం గ్రంథాన్ని డాక్టర్ గుమ్మా వీరన్న ఆవిష్కరించి సమీక్ష చేశారు. మేడూరి కృషిని అభినందించారు. ఉద్యమ సాహిత్య అధ్యయనం చేయాలన్నారు. ఎంఎన్ రాయ్ – రాడికల్ హ్యూమనిజం అనే అంశంపై ఏపి హేతువాద సంఘ అధ్యక్షులు గుమ్మా వీరన్న మాట్లాడారు. నేటి సామాజిక సంక్షోభాలకు రాడికల్ హ్యూమనిజమే పరిష్కారమని అన్నారు. భావ విప్లవం ఫలితంగానే రాడికల్ హ్యూమనిజం వచ్చి, మానవాభివృద్ధికి కారణం అవుతుందని అన్నారు. రావిపూడి – హేతువాద, మానవవాద ఉద్యమం అంశంపై మేడూరి సత్యనారాయణ మాట్లాడుతూ రావిపూడి 1948నుంచి రాడికల్ హ్యూమనిస్ట్ గానే ఉద్యమానికి మార్గదర్శిగా మరణం వరకు కృషి చేశారని అన్నారు. 100పుస్తకాలను రచించి, హేతువాది పత్రికకు వ్యవస్థాపక సంపాదకులుగా వ్యవహరించి యువ రచయితలకు శిక్షణ, స్ఫూర్తిని ఇచ్చారని అన్నారు. ఎంఎన్ రాయ్, రావిపూడి వెంకటాద్రి గత 75సంవత్సరాలుగా ఉద్యమ కృషి చేశారని అన్నారు. ఏపి హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి పాల్గొన్నారు.



హేతువాదం, మానవ వాదం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నేతలు

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - చీరాల

నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కరణం బలమ కృష్ణమూర్తి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయితీ రాజ్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నాడు – నేడు కింద, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో చైర్మన్ జంజనం శ్రీనివాస రావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, పంచాయితీ రాజ్ ఈఈ కృష్ణ, కమిషనర్ రామచంద్రరెడ్డి, డిఈ ఐసయ్య, డిఈ శేషయ్య, ఎంపిడిఓ కె నేతాజీ, విద్యుత్ డిఈఈలు టి శ్రీనివాసరావు, జె శ్రీనివాసులు, ఎఈలు శ్యామ్ సుందర్, కె అరుణ, బ్రహ్మం, భాస్కర్ పాల్గొన్నారు.


సమీక్ష సమావేశంలో ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణమూర్తి

పేదలకు భూములు పంచాలి

సిపిఎం నాయకులు వినోద్‌బాబు డిమాండ్

ప్రజాశక్తి - పంగులూరు

కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నందుకు 46సంవత్సరాల క్రితం ప్రభుత్వం పేదలకు ఇచ్చిన భూములను పెత్తందారులు ఆక్రమించుకున్నారని, ఆ భూములను తిరిగి పేదలకు అప్పగించాలని సిపిఎం జిల్లా నాయకులు రాయిని వినోద్ బాబు డిమాండ్ చేశాడు. మండలంలోని అలవలపాడు పదేలతో బుదవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1946లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసిందని, అప్పట్లో అలవలపాడు, తూర్పు కొప్పెరపాడు, తూర్పు తక్కెల పాడు, జనకవరం, రావినూతల, దైవాలరావూరు గ్రామా ల్లోని 90మంది పేదలకు భూములు ఇచ్చారని అన్నారు. కొంత మందికి భూములు చూపించి, కొంతమందికి పట్టాలిచ్చి భూములు చూపలేదని అన్నారు. పెత్తందారు లు పేదలకు ఇచ్చిన భూములను ఆక్రమించుకొని ఇప్పటివరకు సాగు చేసుకుంటున్నారని అన్నారు. వాటిని వారి దగ్గర నుంచి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. భూములు దక్కించుకునేందుకు పేదలు పోరాడాలని సూచించారు. పేదల భూములను గుర్తించి తక్షణమే పంచి ఇవ్వకుంటే పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మురికిపూడి సుధాకర్, ఎర్రమూతు రత్తయ్య, నూతలపాటి సుబ్బయ్య, నూతలపాటి వందనం, పాలపర్తి ఇస్సాకు, పత్తిపాటి ఆశీర్వాదం, పత్తిపాటి కిరణ్, నూతలపాటి భాస్కరరావు పాల్గొన్నారు.



బాధితులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు ఆర్‌వినోద్‌బాబు


సంక్షేమ బ్రోచర్లు అందజేస్తున్న డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు

ప్రతి కుటుంబానికీ సంక్షేమం

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని గవినివారి పాలెం–2 సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ 'జగన్' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. ప్రభుత్వం నుండి పొందిన మేలును కుటుంబాల వారీగా వివరించారు. మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాస రావు, వైసిపీ చీరాల మండలం అధ్యక్షులు ఆసాది అంకాల రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బోయిన కేశవులు, జిల్లా కార్యదర్శి బండారు శివ పార్వతి, జేసీఎస్ మండల ఇంచార్జీ బుర్ల సాంబశివరావు, మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, బుర్ల మురళీకృష్ణ, పర్వతనేని శ్రీనివాసరావు, కీర్తి నాగరాజు, జంగిలి సాంబయ్య, గవిని రాయల్ నాగేశ్వరరావు, బుర్ల కృష్ణ, నర్రా బ్రహ్మయ్య, చావలి వాసు, గొర్ల శ్రీనివాసరావు, దొన్నెంపూడి కాంతయ్య, జోగి నాగయ్య, దొన్నెంపూడి జార్జి, మురుగు శాంసన్, దొన్నెంపూడి ఆదాం, గడ్డం పునయ్య, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, ఇంటింటికీ తిరిగి మరలా జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమం గురించి వివరించడం జరిగింది.


కేంద్ర బృందానికి వినతి పత్రం ఇస్తున్న నరేంద్రవర్మ

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

మిచాంగ్ తుఫాన్ వల్ల తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్ర వర్మ కేంద్ర బృందానికి వినతి పత్రం అందజేశారు. నష్టపోయిన పంటలను పరిశీలించేందుకు బాపట్ల జిల్లాకు విచ్చేసిన కేంద్ర బృందాన్ని చెరుకుపల్లిలో ఆయన కలిశారు. నష్టపోయిన పంటలు పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవడంతోపాటు తడిసి, రంగు మారిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు.

చెరుకుపల్లి : పంట నష్టపరిహారం అంచనాలకు వచ్చిన కేంద్ర బృందానికి టిడిపి ఇన్చార్జి నరేంద్ర వర్మలు వినతి పత్రాన్ని అందజేశారు. అమర్తలూరు మండలం గోవాడకు కేంద్ర బృందం వచ్చారు. ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ సూచనల మేరకు వినతి పత్రం అందజేశారు. టిడిపి నాయకులు పూషడపు కుమారస్వామి, దివి రాంబాబు, ఎంఆర్‌కె మూర్తి, నాగుల పున్నారావు పాల్గొన్నారు.

పావులూరులో నేత్రదానం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలోని పావులూరు గ్రామానికి చెందిన గుంజి అంకమ్మ(60), పాలడుగు పాపమ్మ (105)అనే ఇద్దరు మృతి చెందటంతో వారి కుటుంబ సభ్యులు కార్నియాలను దానం చేశారు. రోటరీ అవయవదాన కమిటికి సమాచారం ఇవ్వటంతో రోటరీ ప్రతినిధులు సోమేపల్లి రామ్మోహన్‌రావు, జెట్టి వెంకటేశ్వర్లు (స్వామి)లు గుంటూరు శంకర్ నేత్రాలయం వైద్యులకు తెలిపారు. వైద్యులు పావులూరు వచ్చి కార్నియాలను సేకరించారు. నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను రోటరీ అధ్యక్షులు కరి కమలేశ్వరరావు, కోశాధికారి చుండి సాంబశివరావు అభినందించారు.


గుంజి అంకమ్మ (60)


పి పాపమ్మ (105)


సమావేశంలో మాట్లాడుతున్న తాండ్ర సాంబశివరావు

మండల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - కర్లపాలెం

మండలం సరసభ్య సమావేశం ఎంపీపీ యారం వనజ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఒ రాంబాబు మాట్లాడుతూ అభివృద్ధికి, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. నల్లమోతు వారిపాలెం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశం ఎప్పుడు జరిగిన ఏ ఒక్క అధికారీ పాల్గొనడం లేదని అన్నారు. వాళ్ళ కిందిస్థాయి ఉద్యోగలను పంపుతున్నారని అన్నారు. దీనిపై అధికారులు సమాధానం చెప్పాలని కోరారు. ఇలా అయితే ప్రజల సమస్యలు మీకు ఏ విధంగా తెలుస్తాయని ప్రశ్నించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఏదశలో ఉన్నాయో తెలుసుకునేందుకు కూడా వీలు లేకుండా పోయిందని అన్నారు. తుఫాను నష్టం వివరాలు చెప్పడానికి సంబంధిత అధికారులు ఉంటే కదా అని అన్నారు. గ్రామాల్లో పరిస్థితితులపై అధికారులు ఎలా అవగాహన వస్తుందని అన్నారు. ప్రజాప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకోవాలని కోరారు. వారి జరిగే సమావేశానికి అధికారులు అందరూ హాజరు కావాలని కోరారు. ఉన్నతాధికారులకు పిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

వైసిపి మహిళా ప్రతినిధిగా అరవింద

ప్రజాశక్తి - భట్టి ప్రోలు

వైసిపి మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా గాలి అరవిందను నియమిస్తూ బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైసిపి అధిష్టానం తనపై నమ్మకంతో నియమిం చటం గర్వకారణం అన్నారు. తాను 1995లో తన 19వ ఏటా నుండి పంచాయతీ వార్డు సభ్యునిగా గెలిచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించినట్లు తెలిపారు. అప్పటి నుండి కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా, మహిళ కమిషన్‌లో జాతీయ స్థాయి వరకు పనిచేశానని అన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ మరణానంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డితో రాజకీయ ప్రయాణం కొనసాగిస్తున్నానని తెలిపారు. స్థానిక మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కనువంతు కృషి చేశానని అన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలకు దగ్గర అయ్యారని, మరోమారు సిఎంగా గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మంత్రి నాగార్జునను వేమూరు నుండి సంతనూతలపాడుకు మార్చటం కొంతమేర కార్యకర్తలను కలసివేస్తున్నప్పటికీ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కట్టుబడి పని చేస్తామని అన్నారు. మహిళా విభాగం అధ్యక్షులు పోతుల సునీత నుండి తనకు మహిళా అధికార ప్రతినిధిగా నియామక పత్రం అందినట్లు పేర్కొన్నారు.


అధికార ప్రతినిధి గాలి అరవింద

తైక్వాండో పోటీల్లో జాతీయ స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నిజాంపట్నం

జాతీయ స్థాయి తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలను ఈ నెల 9, 10తేదీల్లో ఒంగోలులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ పోటీలకు బాపట్ల జిల్లా నుంచి 33మంది క్రీడాకారులు హాజరయ్యారు. వారిలో 10బంగారు, 13రజిత, 10కాంస్య పతకాలు సాధించారు. కె గురుమణివర్మ, డి రెశ్వంత్‌రెడ్డి, కె రాకేష్‌రెడ్డి, డిభాను ప్రకాష్‌రెడ్డి, వై హరిద్రాణి, షేక్ బాజీ, షేక్ ఆర్షి, కె దుర్గాభవాని, కె తేజసుదీక్ష, ఏ లక్ష్మి తిరుపతమ్మ బంగారు పతకాలు సాధించారు. వీరు జనవరిలో నేపాల్‌లో జరుగునున్న అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో విజేతలను జిల్లా తైక్వాండో సెక్రటరీ కె శ్రీనివాసరావు, ఇంటర్నేషనల్ రిఫరీ హోల్డర్ వైస్ సెక్రెటరీ ఈ విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పి బాబూరావు, పి సిరాజ్ ఆలీఖాన్, పి బాజీ, కోచ్ నాగరాజు ప్రత్యేకంగా అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.


పథకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

నష్టపోతున్న మాగాణి రైతులు...

ప్రభుత్వమే మద్దతుధరతో కొనాలంటున్న అన్నదాతలు



ధాన్యాన్ని గోతాలకు నింపుతున్న రైతులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ధాన్యంలో తేమ శాతంతో సంబంధం లేకుండా తక్షణమే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలి.ధాన్యం సేకరించి వెంటనే మిల్లులకు తరలించాలి.జిల్లాలో ధాన్యం ఆరబెట్టే డ్రయర్లు లేకపోతే పక్క జిల్లాల మిల్లులకు ధాన్యం పంపాలి అని ముఖ్యమంత్రి జగన్ తుపాను సమయంలో అధికారులకు ఆదేశాలిచ్చారు. అయితే జిల్లాలో రైతు బరోసా కేంద్రాల ద్వారా ధాన్యం అమ్మకాలు జరిపే విషయంలో రైతులు గతంలో అనేక ఇబ్బందులు పడుతూ వచ్చారు. ధాన్యం నగదు చెల్లింపుల్లో విపరీత జాప్యం జరుగుతూ వచ్చింది. రవాణా ఇబ్బందులు కూడా ఉన్నాయి.దీంతో రైతులు ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారస్తులకే అమ్మాల్సివస్తుంది.

గడచిన మూడేళ్ళుగా వరి పంట చేతికి వచ్చే సమయంలోనే తుపానులు సంబవించి భారీ వర్షాల కారణంగా రైతులు నష్టపోతున్నారు. ప్రతి ఏటా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని లక్ష్యాలను నిర్ధేశించడమే తప్ప ఆచరణలో కొద్దిమేర మాత్రమే కొనుగోళ్ళు జరుగుతున్నాయి. ఈ కారణంగా వరిసాగు చేసిన రైతులు గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నారు.ఈ ఏడాది కూడా బాపట్ల జిల్లాలో 153 రైతుబరోసా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు ధాన్యం కొనుగోళ్ళు జరిపేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమాయత్తం అయింది. జిల్లాలో ఖరీఫ్‌లో 2,20,435 ఎకరాల్లో వరిసాగు చేశారు. నాలుగున్నర లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనాగా ఉంది. ఇందులో ప్రభుత్వం ఈఖరీఫ్‌లో కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకుంది 78 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే. 75కిలోల కామన్ రకం ధాన్యంకు రూ.1,637లు, గ్రేడ్ 'ఏ' రకం ధాన్యంకు రూ.1,652లు చొప్పున ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది.

జిల్లాలో ఇప్పటి వరకు 20వేల ఎకరాల్లో మాత్రమే వరికోతలు జరిగాయి. మరో 50వేల ఎకరాలలో వరి కోతకు సిద్దంగా ఉన్న సమయంలో తుపాను వచ్చి కోతలు నిలచిపోయాయి. మరో లక్షన్నర ఎకరాల్లో ఉన్న వరి పైరు ఈనెలలోనే కోతకు రావలసి ఉంది. కంకులు పోసుకుని కొద్ది రోజుల్లో కోతకు సిద్దమయ్యే స్థితిలో మాగాణి పొలాలు తుపానుతో కురిసిన భారీ వర్షాలకు నీటమునిగి ఉన్నాయి. పంట పొలాల్లో ఉన్న నీటికి రైతులు బయటకు పంపే యత్నాలు చేస్తున్నారు. వరి పైరు ఎక్కువ రోజులు నీటిలో ఉంటే ధాన్యం రంగు మారుతుంది.మొలకలు వస్తాయి. తాలు కంకెలు ఏర్పడుతాయి. జిల్లాలోని వేమూరు, రేపల్లె, బాపట్ల వ్యవసాయ డివిజన్లలో వరి సాగు చేసిన రైతులు అపారంగా నష్టపోయే పరిస్థితులున్నాయి. రైతులు కంబైన్డ్ హార్వెస్టర్లను ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి ధాన్యాన్ని దక్కించుకునే యత్నాలు చేస్తున్నారు. వరినూర్పిడి యంత్రాలకు డిమాండ్ పెరగడంతో గతంలో ఎకరా కోతకు రూ.2500 తీసుకునేవారు ఇప్పుడు రూ.4వేలు వరకు తీసుకుంటున్నారు. ధాన్యం నూర్పిళ్ళ ప్రారంభంలో 75 కిలోల ధాన్యం ధర రూ.1800 ఉండగా ఈ తరువాత రూ.1500కు పడిపోయింది. తుపాను తరువాత వరి పొలాల్లో ఇంకా నీరు ఉండడంతో రైతులు వరినూర్పిడిలను మొదలు పెట్టలేదు. తడిచిన, రంగుమారిన ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. ఈదశలో ప్రభుత్వమే రైతులను ఆదుకోవాల్సి ఉంది.



రహదారి పైనే పట్టలు కప్పిన ధాన్యం రాశులు (ఫైల్)

ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభించాం



వి శ్రీలక్ష్మి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్

జిల్లాలో 153 రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేశాం. ఇందుకోసం టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్పర్లను నియమించడం జరిగింది. 172 బయోమెట్రిక్, 200 జిపిఎస్ డివైస్ యంత్రాలు జిల్లాకు వచ్చాయి. ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలుకు కావలసిన గోనె సంచులు అందుబాటులో ఉన్నాయి.ధాన్యం తూకం కోసం వే బ్రిడ్జిలు, ధాన్యం నిల్వల కోసం 5గోదాములు గుర్తించడం జరిగింది. క్వింటా కామన్ రకం ధాన్యంకు రూ.2,183లు, గ్రేడ్ 'ఏ' రకం క్వింటా ధాన్యంకు రూ.2,203లు చొప్పున ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. ధాన్యం మద్దతు ధర, గోనె సంచులు, లేబర్ చార్జీలు, రవాణా చార్జీలను 21రోజుల్లోనే రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుంది. తుపాను తరువాత 14.40 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబరు 1967కు ఫిర్యాదు చేయండి.



నీటిలో నానిపోయిన వరిపైరును పరిశీలిస్తున్న ఎఒ

ప్రారంభమైన నష్టం అంచనాలు

ప్రజాశక్తి - పంగులూరు

తుఫాను కారణంగా నష్టపోయిన పంటలను పరిశీలించి, నష్టం అంచనాలను తయారు చేసేందుకు వ్యవసాయ అధికారులు సిద్ధం అయ్యారు. మండలంలోని రామకూరు, కొండ మంజులూరు గ్రామాల్లో పంట నష్టం అంచనాలను తయారు చేసినట్లు ఎఒ సుబ్బారెడ్డి తెలిపారు. నష్టం అంచనా వేయటానికి గ్రామ స్థాయిలో టీంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 18వరకు పొలాల్లో సందర్శించి, వాస్తవ సాగుదారులను గుర్తించి, 33శాతం కంటే ఎక్కువ పంట నష్టం జరిగిన రైతుల జాబితాను సిద్ధం చేస్తామని తెలిపారు. 18నుండి 22వరకు సామాజిక తనిఖీ కొరకు గ్రామ సచివాలయాలు, ఆర్‌బికెల్లో జాబితాను ఉంచుతామని తెలిపారు. అభ్యంతరాలు ఉన్నట్లయితే పునః పరిశీలించి, 24లోపు పంటల వారీగా రైతుల జాబితాలను ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. తుఫాను వలన 33శాతం కంటే ఎక్కువ పంట నష్టపోయిన రైతులను గుర్తించి, వారి పేర్లు ఆర్‌బికెల్లో విఆర్ఒలు నమోదు చేస్తున్నారని అన్నారు. 2023రబీ సీజన్లో పంటలు సాగు చేసిన వారి వివరాలను, పంట నమోదు చేస్తున్నారని చెప్పారు. శనగ పంట సాగు చేసి నష్టపోయిన రైతులు, తిరిగి పంట సాగు చేసుకునేందుకు రాయితీపై విత్తనాలు కావాలంటే తప్పనిసరిగా పంట నమోదు చేసుకుని ఉండాలని చెప్పారు. పంట నష్టపోయిన రైతులు, పంట నమోదు చేయించుకోవాల్సిన రైతులు ఆర్‌బికెల్లో అధికారులను కలిసి వెంటనే పంట నమోదు చేసుకొని వ్యవసాయ శాఖకు సహకరించాలని కోరారు.

పెరిగిన ధరలు..వంటలమ్మపై భారాలు



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు భారంగా మారింది. కూరగాయలు, పప్పు దినుసుల ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వం చెల్లిస్తున్న ధరకు మించి వర్కర్లపై అదనపు వ్యయమవుతోంది. దీంతో వీరంతా గగ్గోలు పెడుతున్నారు.

మధ్యాహ్న భోజనానికి సంబంధించి ప్రభుత్వం బియ్యం మాత్రమే ఇస్తుండగా, కూరగాయలు, పప్పు దినుసులు, గ్యాస్ తదితర వాటిని కమిటీలే కొనుగోలు చేస్తున్నాయి. వీటికి సంబంధించిన బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తోంది. ఇవి కూడా ఆలస్యంగానే చెల్లిస్తున్నారు. ప్రస్తుతం ఇస్తున్న ధరలు, చాన్నాళ్ల క్రితం నిర్దేశించినవి కాగా కూరగాయలు, పప్పు ధరలు ఆ తర్వాత కాలంలో భారీగా పెరిగాయి. ప్రస్తుతం కందిపప్పు ధర ఆకాశన్నంటుతోంది. మార్కెట్‌లో కేజీ రూ.180కి చేరింది. పప్పుల ధరలో ప్రస్తుతం ఇదే అత్యధికం. మరో వైపు ఉల్లిపాయ కేజీ ధర రూ.60 ఉంది. దీంతో పాటే టామాటా రూ.30 ఉంది. ఈ నేపథ్యంలో వీటిని కొనుగోలు చేసి వంటలు తయారు చేయడానికి వీరంతా నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం చెల్లిస్తున్న ధరలకు, బయట ధరలకు చాలడం లేదు. దీంతో ఈ సమస్య ఎలా అధిగమించాలో తెలియక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ఒకటి నుంచి అయిదు తరగతులు చదివే విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.5.88లు చొప్పున చెల్లిస్తోంది. అలాగే 6 నుంచి పది వరకు విద్యార్థులకు రూ.8.57లు చెల్లిస్తుంది. ప్రాథమిక పాఠశాలల్లో 100 మంది విద్యార్థులకు కేజీ, ఉన్నత పాఠశాలల్లో కేజీన్నర కందిపప్పు వినియోగించాలి. ముఖ్యంగా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న చోట్ల ఈ ధరలు చాలక వంట చేయలేమంటూ ఆవేదన చెందుతున్నారు. ఉన్నత పాఠశాల్లోనూ ఇదే పరిస్థితి. మెనూ ప్రకారం వారంలో మూడు రోజులు కందిపప్పుతో కూడిన వంటకం పెట్టాల్సిందే. ప్రతిరోజూ కచ్చితంగా ఉల్లి, టమాటా వినియోగం ఉంటుంది. ఇక రాగిజావ తయారీ వారంలో మూడు రోజులు అదనం. వంట తయారీకి ఇది కొంత భారంగా మారింది. మరోవైపు గ్యాస్, నూనె, ఎండు మిర్చి, జిలకర్ర ధరలు భారీగా ఉన్నాయి. వీటిని రోజూ వాడాల్సిందే. అధికారులు తనిఖీలు చేసినా, ధరల పరిస్థితితో ఇబ్బందులు పడుతున్న నిర్వాహకులన చూసి గట్టిగా చెప్పలేని దుస్థితి. ప్రాథమిక పాఠశాలల్లో వంట తయారు చేసేవారైతే ఈ ధరలతో భోజనం పెట్టలేమంటూ ఉపాధ్యాయుల వద్ద వాపోతున్నారు.

కందిపప్పు ఇచ్చినా ఇబ్బంది తప్పేది..

ఇచ్చిన మెనూ ప్రకారం, నాణ్యత లోపం లేకుండా భోజనం పెట్టాలని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం ఇస్తున్న బిల్లులు చాలక, సొంత డబ్బులు పెట్టాల్సి వస్తోంది. కేజీ ఉల్లి పాయలు రూ.60కి కొంటున్నాం. ఇది మరింత పెరుగుతుందన్నారు. కందిపప్పు ధర మరీ దారుణం, అంగన్‌వాడీలకు ఇచ్చినట్టే మాకు కనీసం కందిపప్పు సరఫరా చేసిన సరిపోతుందని మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు చెబుతున్నారు. అలాగే రాగిజావ తయారు చేసినందుకు కూడా కొంత ప్రోత్సాహన నగదు అందించాలని కోరుతున్నారు.

మెనూ ఇదే..

సోమవారం : హాట్ పొంగల్ లేదా వెజ్ పలావ్, గుడ్డు, చిక్కీ

మంగళవారం : పులిహోరా, దొండకాయ చట్నీ, గుడ్డు, రాగిజావ

బుధవారం : వెజిటబుల్ రైస్, అలూ కూర్మా, గుడు, చిక్కీ

గురువారం : సాంబార్ బాత్ లేదా పులిహోరా, టమాటా చట్నీ, గుడ్లు, రాగిజావ

శుక్రవారం : అన్నం, పప్పు ఆకు కూర, గుడ్లు, చిక్కి

శనివారం : ఆకుకూరలతో కూడిన అన్నం, పప్పుచారు, స్వీట్ పొంగల్, రాగిజావ

ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళతా



పి ఆంజనేయులు, ఎంఈవో, యర్రగొండపాలెం

ధరలు పెరిగిన మాట వాస్తవమే. అయినప్పటికి ప్రభుత్వం నిర్దేశించిన సూచనల ప్రకారం నాణ్యతతో వండి పెట్టాలి. ఇందులో మార్పులు చేసే అధికారం మాకెవరికీ ఉండదు. క్షేత్రస్థాయి పరిస్థితిని ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లాం. తద్వారా ఏదైనా మార్పులు ఉంటే చేపడతాం.



గుంతలతో అధ్వానంగా ఉన్న రహదారి

డబుల్ రోడ్డు అన్నారు..

• మరమ్మతులు మరిచారు • ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నుంచి త్రిపురాంతకం వెళ్లే రోడ్డును డబుల్ రోడ్డు చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. తీరా దానిని మరిచారు. కనీసం మరమ్మతులైనా పూర్తి చేయాలని వాహనదారులు కోరుతు న్నా పాలకులు పట్టించుకోవడం లేదు. యర్రగొండపాలెం నుంచి త్రిపురాంత కానికి 19 కి.మీ దూరం ఉంది. ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా నిర్మిస్తామని పాలకులు హామీ ఇచ్చారు. అయితే పాలకుల పుణ్యకాలం కాస్తా పూర్తి కావస్తున్నా దానిని పట్టించుకోలేదు. ఈ రోడ్డులో కనీసం వంద దాకా గుంతలు ఉన్నాయి. ప్రధానంగా ఈ మార్గంలో తెనాలి, నూజివీడు, విజయవాడ, వినుకొండ బస్సులు వస్తూ పోతుంటాయి. ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాలు నడుస్తుంటాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు అధికంగా ఉంటారు. 19 కిమీ ప్రయాణించాలంటేనే గంట దాకా పట్టనుంది. పాలకులకు ఎన్నిసార్లు చెప్పినా కనీసం మరమ్మతులు కూడా చేయలేదు. దీంతో గత్యంతరం లేక ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గతంలో రెండు రోజులు పాటు ఆటో డ్రైవర్లు అంతా శ్రమదానం చేసి చిన్న చిన్న చిప్స్, మట్టితో స్వచ్ఛందంగా గుంతలు పూడ్చారు. వాహనాల రద్దీతో పాటు వర్షాలు కురవడంతో ఆ గుంతల్లోని మట్టి అంతా కొట్టుకుపోయి తీరిగి ప్రయాణికులకు అసౌకర్యంగా మారింది. వర్షం కురవడంతో అయ్యప్పస్వామి గుడి దగ్గర నుంచి శ్రీ గౌతమి డిగ్రీ కళాశాల వరకు రోడ్డంతా అధ్వానంగా తయారైంది. ప్రతిరోజూ ఇద్దరు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి డబుల్ రోడ్డు దేవుడెరుగు కనీసం మరమ్మతులైనా చేయాలని కోరుతున్నారు.

మోజెస్ మృతిపై

సిబిసిఐడి విచారణ చేపట్టాలి

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్



మాట్లాడుతున్న బి.రఘురామ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విచారణ పేరుతో నాగెపోగు మోజెస్‌పై విచక్షణా రహితంగా వ్యవహరించిన వారిపై సిబిసిఐడి వేసి విచారణ చేపట్టాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ కోరారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో కెవిపిఎస్ నాయకులు మాట్లాడుతూ..రాజకీయ ఒత్తిడికి తలొగ్గి తరచూ అమాయకులను వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. యర్రగొండపాలెంలో గత బుధవారం మోజెస్‌ను సంబంధం లేని గొడవలో పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసులు తీవ్రంగా కొట్టారని, మనస్తాపానికి గురైన మోజేష్ పోలీస్ స్టేషన్లోనే పెట్రోలు పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. వారం రోజులు గుంటూరు ఆసుపత్రిలో మత్యుతో పోరాడి మంగళవారం చనిపోయారన్నారు. ఈ ఘటన ప్రేరేపించే చర్యలు చేపట్టిన ఎస్ఐ, సిఐపై సిబిసిఐడి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వైసిపి ప్రభుత్వ పాలనలో దళితులంటే పోలీసులకు అలుసుగా మారిందని ఫ్రెండ్లీ పోలీస్ అంటూ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో కొందరు చెవికెక్కించుకోవడం లేదన్నారు. విచారణ పేరుతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, స్టేషన్లకు పిలిపించి కులం పేరుతో, అసభ్య పదజాలంతో దుర్భాషలాడుతున్నారని, అడిగితే విచక్షణారహితంగా హింసిస్తున్నారని వారు తెలిపారు. నేడు యర్రగొండపాలెంలో మోజెస్ మృతిపై జిల్లా ఎస్‌పి సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. పశ్చిమ ప్రకాశంలో బాధితులు పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న దాష్టీక చర్యలకు ముగింపు పలకాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాఘవులు, వి.మోజేష్, అత్తంటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- ఎకరాకు రూ.50 వేలు పరిహారమివ్వాలి
- కరువు నివారణ చర్యలు చేపట్టాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తుపాన్‌తో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం డిమాండ్ చేశారు స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఎం జిల్లా ప్లీనం సమావేశం బుధవారం జరిగింది. సమావేశానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మంతెన సీతారాం మాట్లాడుతూ మిచౌంగ్ తుపాన్ రాష్ట్రంలో రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీసిందని, పంట చేతికి వచ్చే సమయంలో తుపాన్ రావడంతో పంటలు దెబ్బతిన్నాయన్నారు. దీంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయారని, రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని విమర్శించారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం నుంచి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం తప్ప పని జరగటం లేదని విమర్శించారు. తుపాన్ వెళ్లి వారం రోజులు పూర్తయినా ఇంతవరకు ఒక్క రైతుకు కూడా నష్టపరిహారం చెల్లించేందుకు అవసరమైన చర్యలు తీసుకోలేదన్నారు. దెబ్బతిన్న పంటకు ఎన్యుమరేషన్ ఇంత వరకు చేయలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటకు ఎన్యుమరేషన్ చేసి నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 50 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉందని, గతంలో 400 మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తే ప్రస్తుతం 103 మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా కరువు మండలాలను గుర్తించి వెంటనే కరువు నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ నేటికీ పారిశ్రామికంగా, వ్యవసాయ రంగంలో అభివద్ధి చెందలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిరంకుశ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాలను ఆపి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే జగన్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. తెలంగాణ ఎన్నికల ఫలితాలను చూసైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలని, ప్రజా అనుకూల విధానాలను అవలంబించాలని కోరారు

గుండ్లకమ్మ గేట్లకు మరమ్మతులు చేయాలి

గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లకు వెంటనే మరమ్మతులు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ రెండవ గేటు విరిగిపోయిందని, మరమ్మతులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. 16 నెలల క్రితం ప్రాజెక్ట్ 3వ గేటు విరిగిపోయినా మరమ్మతులు చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు ప్రాజెక్టు గేట్లు సరిగా లేకపోవడంతో నీరంతా వృథాగా పోతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రాజెక్ట్ గేట్లు మరమ్మతులు చేసేందుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రకాశంను కరువు జిల్లాగా ప్రకటించి కరువు నివారణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జిల్లా మొత్తాన్ని కరువు జిల్లాగా ప్రకటించి నివారణకు అవసరమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, ఎస్‌కె మాబు, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు, ఎం.రమేష్, ఊసా వెంకటేశ్వర్లు ,వెల్లంపల్లి ఆంజనేయులు, డి.సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు, పట్టణ మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా విజయ్, వినోద్


వినోద్, విజయ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా కె.విజయ్, సిహెచ్ వినోద్ ఎన్నికయ్యారు. స్థానిక ఎల్‌జిబి భవన్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా 45 మహాసభ జరగగా, హాజరైన ప్రతినిధులు కొత్త జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా కె.విజయ్, కార్యదర్శిగా సిహెచ్ వినోద్, ఉపాధ్యక్షులుగా వీరాస్వామి, దేవరాజు, మధు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా లోకేష్. జీవన్.పాండు రంగారావు, కమిటి సభ్యులుగా తేజ, బాజీ, అరవింద్, మరియరాజు, రంగనాథ్, ప్రవీణ్, నాగార్జున, పుష్పలత, షరిష్మ, దర్శి కో ఆప్షన్, వై పాలెం కో ఆప్షన్, పిఎస్ఎన్ కో ఆప్షన్ ఎన్నికయ్యారు.

ఆమోదించిన తీర్మానాలలో కొన్ని..

- ప్రకాశం జిల్లా యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటిలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలి.
- ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి.
- సంక్షేమ హాస్టళ్లకు పెరిగిన ధరలకు అనుగునంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలి, క్రమం తప్పకుండా ఇవ్వాలి. హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి
- కొత్త జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి. మూసివేసిన ప్రాథమిక పాఠశాలలు తిరిగి తెరవాలి.
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి
- విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలి.
- పెండింగ్‌లోని విద్యా దీవెన, వసతిదీవెన ఫీజులు విడుదల చేయాలి.

జిజిహెచ్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు



రాజేశ్వరరావును సత్కరిస్తున్న తిరుమలరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మానవ సేవే మాధవ సేవ అని, రోగుల పని పట్ల అంకితభావం, సాటి వారి పట్ల ప్రేమ అనురాగాలు చూపించడమే క్రీస్తు మార్గం అని ఆ మార్గంలో వైద్య సేవలు అందించాలని ప్రముఖ వైద్యులు, మాజీ రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. జిజిహెచ్‌లో నర్సింగ్ సిబ్బంది ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భగా జిజిహెచ్‌లో ఏర్పాటు చేసిన ప్రతేక ప్రార్థన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకరరావు మాట్లాడుతూ అందరూ మంచి జీవన విధానంతో ఆనందంగా గడపాలని, దేవుని సేవ ఎంతో గొప్పదని ఆయన అన్నారు. సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ బి.తిరుమలరావు మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ వేడుకలు చేసుకోవడం మంచి పరిణామం అని, పేదలకు సేవ చెయ్యడం ద్వారా మీరు మరింత ఆనందాన్ని పొందుతారని అన్నారు. ఎఆర్ఎంఒ డాక్టర్ అనిల్, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ అచ్చంనాయడు, నర్సింగ్ సూపరింటెండెంట్ సంపూర్ణమ, పాల్గొన్నారు. అనంతరం రాజేశ్వరరావును వైద్యులు ఘనంగా సన్మానించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత


స్టడీ మెటీరియల్ అందజేస్తున్న బూచేపల్లి

ప్రజాశక్తి-చీమకుర్తి

బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండలంలోని చీమకుర్తి జిల్లాపరిషత్ పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,దేవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. బుధవారం ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో వారు పాల్గొని మాట్లాడుతూ తమ ట్రస్టు ఆధ్వర్యంలో మండలంలో విద్యాభివృద్ధికి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. దేవరపాలెం పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి ఆశయాలకనుగుణంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ జి ఓబులరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పులి వెంకటరెడ్డి, చిన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌శాస్త్రి, వీరాస్వామి, మాజీ వైస్ ఎంపిపి బూచేపల్లి నాగిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పని బారెడు..జీతం మూరెడు..

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- ఆశా వర్కర్ల పనిభారం తగ్గించాలి
- నేటి నుంచి ఆశావర్కర్ల 36 గంటల ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆశావర్కర్ల పనిభారంతో నలిగిపోతున్నారు. సెలవులు లేకుండా పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వీరు చేస్తున్న పనులకు ఇస్తున్న జీతానికి ఎంతో వ్యత్యాసం ఉంది. ఓ వైపు రాజకీయ వేధింపులతో ఆశ వర్కర్లు అల్లాడిపోతున్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈనెల 13, 14 తేదీల్లో 36 గంటల ధర్నాకు యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. అశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి డిమాండ్లపై ప్రత్యేక కథనం...

ప్రకాశం జిల్లాలో సుమారు 2000 మంది ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పనిచేసేవారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆశ వర్కర్లు సచివాలయాల పరిధిలో పనిచేస్తున్నారు. వీరికి గౌరవ వేతనం రూ.10 వేలు ప్రభుత్వం ఇస్తోంది. 1000-1200 మంది జనాభాకు ఆశ వర్కర్ పనిచేయాల్సి ఉంది. జనాభా సంఖ్య పెరిగినా ఆదే ఆశ వర్కర్‌తో పనిచేస్తున్నారు. గ్రామంలో గర్భిణీలు, బాలింతలను నమోదు చేసుకోవటం, కొత్త జబ్బులు వస్తే వాటిని అధికారులకు తెలియజేయటం వీరి పని. వైపిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా వర్కర్లపై పని భారాన్ని పెంచింది. 10,000 వేతనం ఇస్తున్నామనే పేరుతో 24 గంటలు చాకిరి చేయిస్తున్నారు. సిబ్బంది వేయాల్సిన అనేక రకాల పనులు బెదిరించి, వేధించి ఆశాలతో చేయిస్తున్నారు. మొబైల్ వర్క్‌పై శిక్షణ ఇవ్వకుండా. 14 రకాల యాప్స్ లో పనిచేయిస్తున్నారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో నెట్‌వర్క్ లేకపోయినా ఫోన్లు పనిచేయక పోయినా ఆశావర్కర్లే బాధ్యుల్ని చేస్తూ నిందిస్తున్నారు. ప్రభుత్వం 2జి మొబైల్ ఫోన్లు ఇచ్చింది. ఇవి పనిచేయకపోత సొంత ఫోన్లు కొని పని వేయాలని లేకపోతే ఉద్యోగాల మంది తొలగిస్తామనే బెదరింపులు నిత్యకత్యం అయ్యాయి. ప్రతి రోజూ రిజిస్టర్ లో సంతకాలు చేయాలని, ఎస్ఏహెచ్‌ఎమ్ నిబంధనలకు భిన్నంగా వ్యవహరిస్తు ఆశాలను తీవ్రమైన ఒత్తిడికి ప్రభుత్వం గురిచేస్తోంది. ఈ ఒత్తిడికి తట్టుకోలేక ఆశావర్కర్స్ తీవ్ర మానసిక ఆందోళనకు గురై ఈ మధ్యకాలంలో అనేకమంది గుండెపోటుతో ఆకాల మరణానికి గురవుతున్నారు. వీరిని ప్రభుత్వం పట్టిండుకోవడంలేదు. విధి నిర్వాహణలో నెలకు రూ.4 వేలు సొంత డబ్బులు ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. సర్వేల పేరుతో ఆశాలకు ఊపిరి సలపని పని చేయిస్తూ శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాలను వేధిస్తున్నారు. వీటిని ఖండిస్తూ ఆశాల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ రాష్ట్ర కమిటీ ధర్నాకు పిలుపునిచ్చింది.

రూ.10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలి

ఐవి రాఘవమ్మ, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు



విధి నిర్వహణలో అర్ధాంతరంగా ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఏ కారణంతో ఆశా వర్కర్స్ మరణించినా 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.

36 గంటల ధర్నాను జయప్రదం చేయాలి

పి.కల్పన, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి



ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి. పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ జరిగే 36 గంటల ధర్నాలో ఆశా వర్కర్లు పాల్గొనాలి.